# 'సిలికాన్‌వ్యాలీ'లో ఉగాది వేడుకలు

ఉగాదినాడు ' ఓనమాలు' దిద్దిన తెలుగు బాలలు



లివర్మార, మార్చ్26. తెలుగు పిల్లలు దేవగురువు బృహస్పతి వద్ద కలసిగట్టుగా చేసిన
అక్షారాభ్యసం... ముద్దులొలికే చిట్టి పాపల మనసు మురిపించిన పాటలు...
అక్షారాల విన్యసాలతో కవులు ఆవిష్కరించిన రసరమ్యభావ చిత్రాలు....
గాన గంధర్వులు గజల్ బాణిలో మనసు మెమరపింప జేసి చేయించిన గానసుదారసపానం....
ఉగాది పచ్చడి , పంచాంగ శ్రావణం,అణువణువూ నిండిన ఆహార్యం....
ఇవన్ని కలగలిసిన తెలుగు సంప్రదాయ సపవర చాపం ఆధునిక సాంకేతికతకు
పుట్టినిల్లయిన సిలికాన్ వేలిలో సరికొత్త హంగులతో సుసంపన్నమయింది.
వీటికి తోడుగా కార్యక్రమం ఆసాంతము ఆస్వాదించిన ప్రేక్షకులతో ఆవరణ కిక్కిరిసిపోతే,
క్రమశిక్షణ,తపన, మూర్తీభవించిన కార్యకర్తలే అందరికి వండి, వడ్డిస్తే ....
ఈ షఢ్రసోపేతమైన అనుభూతే సిలికానాంధ్ర ఈ సర్వజిత్ ఉగాది పురస్కరించుకుని చేసుకున్న
ఉత్సవం.

సిలికానాంధ్ర సంస్థ తమ సాహితి సాంస్కృతిక సాంప్రదాయ స్ఫూర్తిని సర్వజిత్ ఉగాది సంరంభంతో మరో సారి వెలుగెత్తి చాటింది. సిలికాన్ వేలిలోని శివ,విష్ణు దేవాలయం(లివర్మొరు),సిలికానాంధ్ర సంయుక్తంగా మార్చ్24వతారికున నిర్వహించిన''శ్రీసర్వజిత్ నామ ఉగాది ఉత్సవం-గజల్‌గాంధర్వం'' దిగ్విజయమైంది.ప్రవేశ ద్వారం వద్దనే ఉగాది పచ్చడిని ఆత్మీయంగా అందుకుని ప్రాంగణంలోకీ అడుగిడిన తెలుగువారికి రసమయి లోకాలు ఆవిష్కరించబడ్డాయి.

మొదట ఉదయం 11గం. నుండి3గం వరకు పిల్లలకు వయసుననుసరించి చిట్టి పొట్టి పాటలోను,మాస, ఋతు, రాశులలోను,సంవత్సరాల పేరనోను పోటిలు నిర్వహించారు. శ్రీమతి వసంత మంగళంపల్లి శ్రీరాజశేఖర్ మంగళంపల్లి దంపతుల సారధ్యంలో కార్యకర్తలు గత నెల రోజులుగా ప్రణాళికాబద్దంగా ఈ బహత్ కార్యక్రమాన్ని ఏమాత్రం లోటు పాటు లేక నడిపించి అందరిచే మన్నలందుకున్నారు.170మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గోని విశేష ప్రతిభ కనపరిచారు. వారికి కేటాయించిన అంశాలకన్నా రెండాకులు ఎక్కువే చదివి ఉత్సాహంగా పాల్గోనడంతో న్యాయ నిర్ణేతల పని కత్తి మీద సాము అయ్యింది.సిలికాంధ్ర ఈ ఉగాదిని పురస్కరించుకుని ప్రవాస తెలుగు చరిత్రలో మరో కొత్త అద్యాయానికి తెరతీసింది. తెలుగు వారి పిల్లలకు తెలుగులో అక్షరాస్యతను, ఆపై

ప్రతిభ పెంపొందించే సదాశయంతో వారంతపు పాఠశాలను 'మనబడి' అన్న పేరుతో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తుంది.

అందులో భాగంగా త్వరలో ప్రారంభమవబోయే 'మనబడి' విద్యార్థులకు దేవగురువు బృహస్పతుల వారి సమక్షంలో ఈ రోజు వారి తల్లిదండ్రులచే పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించింది. శ్రీ కూచిబొట్ల ఆనంద్ నేతృత్వంలో బృందం గత కొన్ని నెలలు శ్రమించి తయారుచేసుకుంటున్న పాఠ్య ప్రణాళికలను అనుసరించి వచ్చేవారం నుండి తరగతులు ప్రారంభించడానికి ఈ ఉగాది నాడు ' ఓనమ'లు దిద్దించి శ్రీకారం చుట్టిన సికానాంధ్ర సుమారు 150 మంది పిల్లలు విద్యార్థులుగా నమోదు చేసుకున్నారని , పాఠ్య ప్రణాళిక అత్యున్నత ప్రమాణాలకనుగుణంగా తయారయిందని , మనబడి నిర్వాహకులు శ్రీ కిషన్ రావు,శ్రీ తిరుమల శ్రీనివాసరావు, శ్రీమతి వలి, శ్రీ శంకర్ తూములూరు , శ్రీ రాజుగారు తెలిపారు. తెలగురు విశ్వ విద్యాలయచం తరుపున శ్రీమతి ఆవుల మంజులత తమ దూరవాణి సందేశంలో 'సిలికానాంధ్ర నిర్వహించబోతున్న 'మనబడి' సంపూర్ణ సహకారం అందిస్తామని, ప్రవాసంలో జరగుతున్న ఈ గొప్ప కార్యక్రమం ఎంతో అభినందనీయం అని అన్నారు.

ఆపై సాయంత్రం 5 గంటలకు ఘనపాఠి శ్రీ మారేపల్లి వెంకట శాస్త్రి వేద పఠనతో ఉత్సవ కార్యక్రమం ప్రారంభమయ్యింది. శ్రీమతి షీలా సర్వా నిర్వహణలో పిల్లలు స్వాగత గీతాలాపనలతో పండుగ వాతావరణాన్ని కల్పించారు. అటుపై ఉత్సవంలో భాగంగా కవి సమ్మేళనానికి కార్యదర్శి శ్రీ తల్లాప్రగడ రావు కవులను వేదిక పైకి ఆహ్వానించారు. సిలికానాంధ్ర అధ్యక్షులు శ్రీ విస్సంరాజు, శ్రీ ఫణి ఆహుతులను స్వాగతిస్తూ, ప్రకతి తనలో వచ్చే మార్పులను చూసి మురిసిన క్షణాలను పండుగ చేసుకునే ఈ సమయం మన జీవితంలో నిత్య నైతనత్వం వెల్లి విరచయడానికి సంసిధ్దులవుగామని ఆకాంక్షించారు. ఆనాటి కార్యక్రమానికి అధ్యక్షులుగా హ్యూసను నుంచి విచ్చేసిన హాస్య రచయిత, వంగూరి ఫౌండేషన్ ను నిర్వాహకులు శ్రీ వంగూరి చిటెన్ రాజు గారు వ్యవహరించారు. ఆయన స్వీయ కవితతో, ఆసాంతమూ చక్కటి హాస్య చతురత నిండిన ఛలోక్తులతో నిర్వహించిన తిరులో ఆద్యంతమూ సభాప్రాంగణంలో నవ్వులు వెల్లి విరిశాయి. సంప్రదాయ రీతిలో శ్రీ మారేపల్లి శాస్త్రి గారు పంచాంగ పఠనం చేసి భవిష్యత్తును హాస్యస్పోరక చెణుకులతో వివరించి అందరినీ ఆకట్టుకున్నారు.

కవిసమ్మేళనం కార్యక్రమంలో కవులు శ్రీ యేడెం మస్తాన్‌రెడ్డి ఓంకార తత్వం గురించి, శ్రీమతి ముంతాజ్ బేగం ప్రవాసంలో తెలుగు వారిని గురించి, శ్రీమతి కూచిబొట్ల శాంతి 'తెల్లవారి గడ్డలో తెలుగు బిడ్డ ' గూర్చి స్వీయకవితలను చదివి అలరించారు. శ్రీప్రఖ్య మధు దుర్గాదేవికి త్రిమూర్తుల వల్ల కష్టాల గూర్చి, శ్రీ తల్లాప్రగడరావు 'మా ఊరివాడు' గురించి వ్రాసిన కవితలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శ్రీ గుండా శివచరణ్ కావ్య కన్యను గురించి, శ్రీ దారా సురేంద్ర పర్యావరణం గురించి వ్రాసిన కవితలు శ్రోతలను ఆలోచింపచేశాయి. వేదిక పైనే గాక ప్రేక్షకులలో నుండి కవితా స్పూర్తిని వెలికితీయడానికి సిలికానాంధ్ర చిత్రకవిత్వం అనే అంశాన్ని నిర్వహించింది. అందులో భాగంగా మూడు చిత్రాలను చూపి కవితలు వ్రాయమని కోరగా ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించి ఆశువుగా కవితలు వెల్లువెత్తాయి. కవి సమ్మేళనం అనంతరం కార్యవర్గం శ్రీ చిటెన్ రాజు గారిని 'సిలికానాంధ్ర సాహిత్య భారతి' బిరుదుతో సత్కరించారు.

అనంతరం సిలికానాంధ్ర చేసిన అపూర్వ ప్రయోగం 'గజల్ గాంధర్వం' శ్రోతలను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత తెలుగు గజల్ కవులు శ్రీ సి.నా.రె., శ్రీ రెంటాల వ్రాసిన గజళ్ళు ఐదు, సిలికానాంధ్ర

కార్యదర్శి శ్రీ తల్లాప్రగడరావు వ్రాసిన గజళ్ళు నాలుగు శ్రీమతి పోటి యామిని, శ్రీ తల్లాప్రగడ రావు, శ్రీ నారాయణ రాజు స్వరపరిచి, ఆలాపించిన తీరు విశేషంగా అలరించింది. వారితో పాటుగా శ్రీ వంశీకష్ణ నాదెళ్ళ, శ్రీ చంద్రశేఖర్, శ్రీమతి శ్యామల దశిక, శ్రీమతి పద్మిని గజళ్ళు ఆలాపించగా, శ్రీ నెల్లూర్ హేమానంద్ తబలపై, శ్రీ భమిడిపాటి శ్రీనివాస్ హార్మోనియంపై వాద్య సహకారం అందించారు. శ్రీ కూచిబొట్ల ఆనంద్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ప్రతి పాటకు సరి అయిన నేపథ్యాన్ని వివరించారు. సంప్రదాయ ఉర్దూ గజళ్ళకు ధీటుగా సాగిన గానం ప్రేక్షకులను ఆనందంతో చిందులేయించింది. పారవశ్యంతో భావాలను పలికించడంతో వేదికపైకి వచ్చి మరి గాయనిగాయకులను అభినందించడం విశేషం.

మరో ముఖ్య విశేషం, శ్రీమతి హరి సరోజ సారధ్యంలో శ్రీ కూచిబొట్ల రవీంద్ర, శ్రీ చివుకుల రవి సహకారంతో సిలికానాంధ్ర నల భీములు, అన్నపూర్ణలు షడ్రసోపేతమైన భోజనం స్వయంగా వండటం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మధురానుభూతులను మిగిల్చింది. ఉత్సవమంటే ఏమిటో తెలియజెపుతూ, ఆత్మీయత, అభిమానాలు పంచుతూ కార్యకర్తలు ఆదరణ చూపటాన్ని పలువురు కొనియాడారు. అనేకమంది చిన్నారులు కార్యక్రమం సాంతమూ ఆసక్తిగా చూసి తమ సంస్కతి గురించి తెలుసుకోవాలన్న తపన వెల్లిబుచ్చడం అభినందనీయం. కార్యక్రమం అంతా తమ తల్లిదండ్రులను సంప్రదాయాలను గూర్చి అడిగి తెలుసుకోవడం ఒక విశేషం.